పత్రికా ప్రకటన

# పిల్లలలో నివారించగల అంధత్వ నివారణకు ఎఐ/ఎంఎల్ ను ఉపయోగించడానికి ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ మరియు కాగ్నిటివ్ కేర్ భాగస్వామ్యం

*శిశువులు మరియు చిన్న పిల్లలలో మయోపియా, రెటినోపతి ఆఫ్ ప్రీమెచ్యూరిటీ, మరియు ఇతర నేత్ర ఆరోగ్య వ్యాధుల తొలి సంకేతాలను అర్థం చేసుకోవడానికి అధునాతన కంప్యూటర్ శాస్త్రాలను వినియోగించుకోవడానికి ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థకు కాగ్నిటివ్ కేర్ సహకారం*

**హైదరాబాద్, నవంబర్ 3, 2022:** అంధత్వ నివారణకు ప్రపంచ ఆరోగ్య సంస్థ భాగస్వామ్య కేంద్రం అయిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ, మరియు ఆరోగ్య సంరక్షణలో ఎఐ అంకుర సంస్థ మరియు ఆరోగ్య ప్రమాదాల త్వరిత గుర్తింపు మరియు పరిమాణీకరణంలో అగ్రగామి సంస్థ కాగ్నిటివ్ కేర్ శిశువులు మరియు పిల్లలలో కంటి వ్యాధులు మరియు ప్రతికూల కంటిసమస్యలను త్వరితంగా గుర్తించే ప్రయత్నాలను సంయుక్తంగా కొనసాగించేందుకు భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఈ భాగస్వామ్యం ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నైపుణ్యాన్ని మరియు కంటి ఆరోగ్యంలో పరిశోధనను వ్యక్తిగత మరియు జనాభా స్థాయిలలో ఆరోగ్య ప్రమాదాల ప్రవృత్తిని ముందుగా లెక్కించడానికి క్లినికల్ మరియు సామాజిక నిర్ణాయకాలతో పరస్పర చర్య చేసే కణికీయ అంతర్దృష్టులు మరియు నమూనాలను కలిగి ఉండే కాగ్నిటివ్ కేర్ ఎఐ వేదికతో మేళవిస్తుంది.

ప్రపంచవ్యాప్తంగా శిశువులు మరియు చిన్నపిల్లలలో నివారించగల అంధత్వానికి ఒక ప్రధాన కారణం రెటినోపతి ఆఫ్ ప్రీమెచ్యూరిటీ (ఆర్వోపి). గ్రామీణ జిల్లాలను గణనీయంగా ప్రభావితం చేస్తూ, భారతదేశం ఒక ఆర్వోపి విస్ఫోటనాన్ని ఎదుర్కొంటున్నది. ఇంకా, 2050 సంవత్సరంనాటికి ప్రపంచ జనాభాలో 50% ప్రజలను మయోపియా విస్ఫోటనం ప్రభావితం చేస్తుంది. గత ఇరవై సంవత్సరాలలో భారతదేశంలోని పిల్లలలో మయోపియా వ్యాప్తి నాలుగింతలు అయింది. భారతదేశంలో ప్రస్తుతం కనబడుతున్న ఆర్వోపి మరియు మయోపియా పోకడలను నియంత్రించడానికి మరియు సంభావ్యంగా తగ్గించడానికి క్రియాశీల నివారణ మరియు ఉపశమన వ్యూహాలు అవసరం.

"కాగ్నిటివ్ కేర్ భాగస్వామ్యం మాకెంతో ఆనందదాయకం. వైద్య నిర్వహణ మరియు యాంత్రిక అభ్యాసాలలో మా సమిష్టి నైపుణ్యం చిన్నపిల్లలు మరియు శిశువులలో ఆర్వోపి మరియు మయోపియాలను త్వరిత నిర్ధారణ వేగాన్ని పెంచడంలో మాకు సహాయపడుతుందని మేము విశ్వసిస్తున్నాము. ఈ భాగస్వామ్యం అనేక ఇతర తీవ్రమైన కంటివ్యాధులను పరిష్కరించడానికి ఎఐ, ప్రగాఢ అభ్యాసం మరియు ఆధునిక గణనశాస్త్రాలను అత్యంత

ప్రభావవంతంగా ఉపయోగించుకోవడానికి మార్గాన్ని సుగమం చేయగలదనికూడా మేము ఆశిస్తున్నాము," అన్నారు **డా ప్రశాంత్ గర్గ్, ఎగ్జిక్యూటివ్ అధ్యక్షులు, ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ.**

"ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలో మా భాగస్వాములతోపాటు శిశువులలో అంధత్వం మరియు పిల్లలలో మయోపియాతోసహా ప్రతికూల ఫలితాలను నివారించడానికి కంటి స్థితుల ప్రవృత్తిని అర్థంచేసుకోవడంలో ఆరోగ్య సంరక్షణా విభాగాలకు మద్దతునివ్వడమే మా లక్ష్యం," అన్నారు **షీనా గిల్, అధ్యక్షులు మరియు సిఈవో, అమెరికాస్ కాగ్నిటివ్ కేర్.**

"ప్రతి కంటి ఆరోగ్య ఫలితం వెనుక 'ఎందుకు'ను సంరక్షకులు అర్థంచేసుకోవడానికి సహాయపడటానికి మా నమూనాలు వివరించగల ఎఐ నిర్వాహకతను అందిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యకరమైన నేత్రాలు మిలియన్ల పిల్లలకు అందుబాటులో లేవు. శైశవంలో మరియు బాల్యంలో నేత్ర ఆరోగ్య జటిలతలు దీర్ఘకాల ఆరోగ్యాన్ని మరియు సంక్షేమాన్ని ప్రభావితం చేస్తూ ఉంటాయి. త్వరిత గుర్తింపు మరియు జోక్యంతో కొన్ని ప్రతికూల కంటి ఆరోగ్య పరిణామాలను ఇప్పుడు మనం నివారించగలం," అని పేర్కొన్నారు **డా సురేష్ అత్తిలి, కాగ్నిటివ్ కేర్ సహ-స్థాపకులు.**

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ:** 1987 సంవత్సరంలో స్థాపించబడిన, అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రమయిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) ఒక సమగ్ర నేత్ర ఆరోగ్య సౌకర్యం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐలో పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్థ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి. ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థలో భారతదేశంలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలో విస్తరించిన 260+ కేంద్రాలున్నాయి. సమాజంలోని అన్ని వర్గాలకీ సమానమైన మరియు నాణ్యమైన నేత్ర సంరక్షణ అందజేయడం సంస్థ లక్ష్యం.గ్రామాలనుంచి నగరంవరకూ సమాజంలోని అన్ని వర్గాలనూ ఆవరిస్తున్న ఎల్విపిఇఐ ఐదు-శ్రేణుల 'నేత్ర ఆరోగ్య పిరమిడ్' నమూనా ఉన్నతమైన నాణ్యతగల మరియు సమగ్రమైన – నివారణ, చికిత్స మరియు పునరావాసం – నేత్ర సంరక్షణ అందరికీ అందిస్తున్నది. ఇది 3 కోట్ల 41 లక్షలకు పైగా ప్రజలకు సేవచేసింది. అవసరమైన సంరక్షణ క్లిష్టతతో సంబంధంలేకుండా అందులో 50% పూర్తిగా ఉచితం.

**కాగ్నిటివ్‌కేర్:** వైద్యం, జీవశాస్త్రం, జన్యుశాస్త్రం, మరియు సామాజిక నిర్ధారకాల కూడలివద్ద ఎఐ, ఆధునిక గణితం, మరియు గణాంకాలను సమగ్రపరిచే ప్రపంచంలోని మొట్టమొదటి సమగ్ర ఆరోగ్య ప్రమాద పరిమాణ పరిష్కారాన్ని రూపొందించడానికి విజ్ఞానంలో అగ్రగామిగా పనిచేస్తోంది. పేటెంట్ పెండింగ్‌లో ఉన్న కాగ్నిటివ్‌కేర్ యొక్క ఎంఐహెచ్ఐసి స్కోర్™ వేదిక ప్రసూతి, పిండం మరియు శిశు ఆరోగ్య ప్రమాదాలకోసం ప్రవృత్తిని అంచనా వేస్తుంది, ఇది గర్భధారణ చక్రం ప్రారంభంలో ప్రసవానంతర, ఇంట్రాపార్టమ్ మరియు ప్రసవానంతర ప్రమాద స్కోర్‌లుగా వర్గీకరించబడింది. కాగ్నిటివ్‌కేర్ గురించి మరింత సమాచారానికి, దయచేసి www.cognitivecare.com చూడండి.